గృహ నిర్మాణ లక్ష్యాన్ని అధిగమించాలి

కడప : జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని జెసి జి.గణేష్ కుమార్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, హౌసింగ్ పీడీ కృష్ణయ్య లతో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతిపై నియోజకవర్గ మండల స్థాయి అధికారులు, హౌసింగ్ అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పేదలకు ఇళ్లు పథకంలో భాగంగా చేపడుతున్న గృహ నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లే అవుట్ పూర్తయినవి, అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి గృహనిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

గిట్టుబాటు ధరకు కొత్త మెలిక

- ప్రభుత్వ నిబంధనలు పసుపు రైతులకు ఇబ్బందులు
- గరిష్ఠంగా 30 క్వింటాళ్లకు మాత్రమే పరిమితం

ప్రజాశక్తి -చాపాడు

ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకు రైతులు పసుపు కొమ్ములను విక్రయించడానికి ప్రభుత్వం కొత్త నిబంధన విధించింది. దీంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. క్వింటా ధర రూ. 6,850 కల్పిస్తూ ప్రభుత్వం మార్క్‌ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ప్రభుత్వ నిబంధనల పేరుతో రైతులకు చుక్కలు చూపిస్తోంది. దీంతో చేసేదేమీ లేక మార్కెట్ ధరకే అమ్ముకునేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు. ఈనెల 5 నుంచి జిల్లాలోని మైదుకూరు, సిద్దవటం, కడప, జమ్మలమడుగు, ఖాజీపేట, పోరుమామిళ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరకు అమ్మేందుకు అనుమతి ఇచ్చారు. ఒక్కొక్క రైతు నుంచి కేవలం 30 క్వింటాళ్లు మాత్రమే కొను గోలుకు అనుమతి ఇవ్వడంతో అంతకు పైబడిన దిగుబడిని ఎక్కడ అమ్ముకోవాలని వాపోతున్నారు. రైతు సంఘాలు పదవేల వరకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరినప్పటికీ ప్రభుత్వం నామమాత్రంగా మాత్రమే గిట్టుబాటు ధరలు పెంచి , కొనుగోలులో షరతు విధించడంతో ఏ మాత్రం ఉపయోగం లేదని రైతులు వాపోతున్నారు ఎకరా పంట సాగు చేసిన రైతులు 30 క్వింటాల్ వరకు దిగుబడి వచ్చే పరిస్థితి ఉంటుంది. ఆపైగా సాగు చేసిన రైతులు మిగిలిన పంటను ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నిస్తున్నారు. 7 వేల ఎకరాలకు పైగా పసుపు సాగు కాగా 24 వేల మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి ఉంటుంది. జిల్లాలో ఈ క్రాప్ యాప్ ద్వారా 5800 మంది రైతులు పసుపు అమ్ముకునేందుకు అనుమతులు వచ్చాయి . గతం లోనూ 40క్వింటాళ్ల పసుపు కొను గోలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రతి రైతు నుంచి పరిమితంగా మాత్రమే కొనుగోలు చేయడంతో మిగిలిన పంటను దళారులకు నిర్ణ యించిన ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్ప డింది.. ప్రస్తుతం తిరిగి అదే విధానంలో షరతు విధించడంతో రైతులు ప్రభుత్వ విధానంలో మార్పు రావాలని సూచిస్తున్నారు. నిబంధనలు సడలించాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి కూడా గత గురువారం కలెక్టరును కలిసి వినతి పత్రం అందజేశారు. 27మండలాలలో పసుపు సాగు చేయగా 6 కొనుగోలు కేంద్రాలలో మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు ఎక్కువ రోజులు పాటు వేచి ఉండాల్సి వస్తోంది. జిల్లాలో చాపాడు, ఖాజీపేట ,మఠం, చింతకొమ్మదిన్నె, పెద్దముడియం, మైలవరం ,జమ్మలమడుగు, కాశినాయన ,పోరుమామిళ్ల, కలసపాడు, ఒంటిమిట్ట, సిద్దవటం, నందలూరు ,విట్టేల్, పుల్లంపేట, ఓబులవారిపల్లె ,రాజంపేట, రైల్వే కోడూరు, రాజాపాలెం మండలాల పరిధిలో ఐదు వందల ఎకరాల వరకు ప్రతి మండలంలో సాగు చేపడుతున్నారు .మిగిలిన మండలాలలో నామమాత్రంగా సాగు చేపడుతున్నారు.

నిబంధనలు సడలించాలి

పసుపు పంట సాగుకు ఎకరాకు రూ. 80 వేల నుంచి రూ. లక్ష వరకు ఖర్చు అయింది. దిగుబడి మాత్రం 30 నుంచి 35 క్వింటాళ్లు మాత్రమే వచ్చి ంది. ప్రస్తుతం ఉన్న ధరలకు సాగు ఖర్చులు కూడా రావడం లేదు. రూ. 10,000 వరకు పసుపు పంటకు ధరలు ఉంటే ఖర్చులు పోను మిగులుతుంటుంది . ప్రభుత్వం పసుపు పంటకు గిట్టు బాటు ధర పెంచాలి. నిబంధనలు కూడా చాలా కఠినంగా ఉండటంతో రైతులు పసుపు పంటను అమ్ముకోలేని పరిస్థితి.

- రామసుబ్బారెడ్డి, రైతు, సీతారామాపురం.

నష్టాలే మిగులుతున్నాయి

పసుపు కొనుగోలు ఈ క్రాప్ ఆధారంగా చేపడుతున్నారు. . గతంలో నాలుగు నుంచి ఐదు ఎకరాలలో పసుపు పంటను సాగు చేసే వారం. ప్రతి ఏడాది గిట్టుబాటు ధర లేక నష్టాలు మిగులుతున్నాయి. పసుపు పంట ఏడాదిపాటు సంరక్షించుకోవాల్సిన అవసరముంది.గిట్టుబాటు ధర కూడా పెంచాలి. ఈ క్రాప్ తో సంబంధం లేకుండా రైతుల వద్ద ఉన్న పసుపు కొనుగోలు చేయాలి.

- సురేష్, రైతు, సీతారామాపురం.

విద్యకు పేదరికం అడ్డు కాకూడదు

- ఉప ముఖ్యమంత్రి ఎస్. బి.అంజాద్ బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యాకానుక పంపిణీ లో డిప్యూటీ సిఎం, కలెక్టర్, జడ్‌పి చైర్మన్

పిల్లల చదువులు పెద్దలకు భారం కాకూడదన్న ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం 'జగనన్న విద్యా కానుక"పథకం ద్వారా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం గొప్ప విషయమని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. సోమవారం నగరంలోని గాంధీ . నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో 'జగనన్న విద్యా కానుక' కిట్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వహించారు ముఖ్య అతిథులుగా కలెక్టర్ విజయ్ రామరాజు, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ యానాదయ్య, జెసి గణేష్ కుమార్, నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పిల్లల చదువులు తల్లిద ండ్రులకు ఏ మాత్రం ఆర్థిక భారం కాకూడదని, కార్పొరేట్ స్థాయి విద్య, విదేశీ ఉన్నత విద్య అందరికీ అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రాష్ట్ర విద్యా విధానంలో సమూల మార్పులను తీసుకు వచ్చారన్నారు. విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యం, మానసిక వికాసంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి ందంటే ముఖ్యమంత్రి విద్యా రంగంపై ఎంతటి సూక్ష్మ దృష్టిని ఉంచారో అర్థమవుతోందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయించే బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. పేద విద్యార్థుల చదువుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించే బాధ్యత ప్రభుత్వానిదని, లక్ష్యం దిశగా విద్యను అభ్యసించే బాధ్యత విద్యార్థులదే అని సూచించారు. పిల్లల విద్యాభివృద్ధికి తల్లులే ప్రధానంగా బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లలతో ప్రేమగా మెలుగుతూనే వారు పక్కదారి పట్టకుండా మందలించే బాధ్యత కూడా తల్లిదండ్రులదే అన్నారు. జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ వ్యవస్థలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్ల వాత్మకమైన మార్పును తీసుకువచ్చారని తెలిపారు. సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్న కానుక ద్వారా విద్యార్థులకు కిట్‌లు అందించడం ద్వారా తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గుతుందని మరోవైపు విద్యార్థుల తల్లి దండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.

కెవికె రైతుకు రాష్ట్ర స్థాయి పురస్కారం

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

పురస్కారం అందుకుంటున్న రైతు శ్రీనాథ్‌రెడ్డి

కడప ఉమ్మడి జిల్లా రామాపురం మండలం రాచపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనాథ్ రెడ్డికి రాష్ట్ర స్థాయి పురస్కారం వరించిందని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ వీరయ్య తెలియ జేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం 59 వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరమూ అందిస్తారని, అందులో భాగంగా 2023 సంవత్స రానికి గాను కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు అభ్యు దయ రైతు మోపూరు శ్రీనాథ్ రెడ్డిని వరించిందని తెలిపారు. ఆయన వ్యవసాయంలో అద్భుతమైన సేవలు, ఉత్తమ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, నూతన ఆలోచనలకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, పద్ధతులను, వ్యవసాయ నిర్వహణ వ్యూహాలను అద్భుతంగా ఆచరించడం వల్ల ఈ పురస్కారం లభించిందని వారు పేర్కొన్నారు. శ్రీనాథ్ రెడ్డికి జ్ఞాపికతో పాటు రూ. 25 వేల నగదును ప్రస్తుత, పూర్వ ఉపకుల పతులు విష్ణువర్ధన్ రెడ్డి, రఘునాథరెడ్డి, పూర్వపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ భారత వ్యవసాయ సహాయ భారత వ్యవసాయం పరిశోధన సంస్థ న్యూఢిల్లీ డాక్టర్ త్రిలోచన్ మహాపాత్ర వారి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారని తెలిపారు. వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన, మెగా విత్తన మేళాలో కడప కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు వారు పాల్గొని జిల్లాకు సంబంధించి వ్యవసాయ పంటలను, రకాలను, విలువ ఆధారిత ఉత్పత్తులను, ప్రదర్శించి విక్రయాలను జరపడంతో పాటు సందర్శకులు మన్నను పొందారు.

బ్రౌన్ గ్రంథాలయానికి వెయ్యి పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి- కడప అర్బన్

పుస్తకాల అందజేస్తున్న డాక్టర్ నరాల రామారెడ్డి

ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ అవధానకవి డాక్టర్ నరాల రామారెడ్డి సోమవారం తన స్వగృహంలో 1000 పుస్తకాలను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లి కార్జునరెడ్డి, గ్రంథపాలకులు జి.హరి భూషణరావు కు అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నరాల రామారెడ్డి ఇచ్చిన పుస్తకాల్లో తెలుగుతోపాటు సంస్కృత పుస్తకాలు ఎక్కువగా ఉండడం విశేషమని అన్నారు. వారు బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో కాదంబరి, అభిజ్ఞాన శాకుంతలం, ముద్రారాక్షసం, కువలయానందం, విరాటపర్వం, భాగవతం, రంగనాథ రామాయణం, రవీంద్ర గీతాంజలి, నైషధం, రామాయణం, ఆముక్త మాల్యద, కళాపూర్ణోదయం, పారిజాతాపహరణం, వసుచరిత్ర, కాశీశతకం, శ్రీ శ్రీరామచంద్ర హృదయ కల్పవల్లి, స్వరచింతామణి, సమస్యా పూరణలు, ముక్తి పథం, ద్వాదశీ పుణ్యక్షేత్రాలు, పార్వతీశ్వర శతకం తదితర గ్రంథాలున్నాయన్నారు. దాతను యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య అభినందించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, గ్రంథ పాలకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్, పి.చంద్రకిశోర్, సుబ్రహ్మణ్యం హర్షం వ్యక్తం చేశారు.

ఉనికిని కాపాడుకునేందుకే బిజెపి ఆరోపణ

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

రాష్ట్రంలో బిజెపి తన ఉనికిని చాటుకునేందుకే వైసిపిపై ఆరోపణ చేస్తోందని వైసిపి సీనియర్ నాయకుడు, వైఎస్ జగన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రాజకీయాలు పుట్టినప్పటి నుంచి బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో జరిగిన అవినీతి ఎక్కడా జరగలేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దశాబ్దల తరబడి, జెండాలు మోసిన వ్యక్తుల్ని పక్కన పెట్టి, అన్ని అవినీతిలు చేసిన, అన్ని పార్టీలో లీడర్లని పిలిచి, బిజెపిలో చేర్చుకోవడమేనా దేశాభివృద్ధి అని ప్రశ్నించారు. నీచమైన రాజకీయాలు బిజెపి మానుకోవాలని హితవు పలికారు.

పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరం

కడప : పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరం అవుతుందని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్ కుమార్ అన్నారు. ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) ఆధ్వర్యంలో లేబర్, చైల్డ్ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ కడప నగరం శిశు సంరక్షక కార్యాలయం నుంచి కోటిరెడ్డి సర్కిల్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం ప్రాథమికను తెలియజేశారు, పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని చెప్పారు. కార్యక్రమంలో లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు మునుస్వామి, జాన్సన్, శ్రీనివాసులు రెడ్డి, డిస్టిక్ ప్రొహిబిషన్ ఆఫీసర్ చెన్నారెడ్డి, ఎల్ పి ఓ సునీత, అంగన్వాడీ కార్యకర్తలు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రమకు ప్రత్యామ్నాయం లేదు : విసి

కడప అర్బన్ : క్రమశిక్షణ, సమయపాలన, వృత్తిపట్ల నిబద్ధతతో శ్రమిస్తూ ప్రతిభావంతమైన అధ్యాపకులుగా తయారవ్వాలని తద్వారా విశ్వ విద్యాలయం అకడమిక్ ప్రగతిపథంలో పయనిస్తుందని యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ ఉద్బోధించారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో పనిచేసే అకడమిక్ కన్సల్టెంట్లతో సోమవారం ఆయన సైన్స్ బ్లాక్‌లోని 180 సెమినార్ హాల్‌లో సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా అకడమిక్ కన్సల్టెంట్ల పరిచయం అనంతరం ఆయన మాట్లాడారు. విశ్వవిద్యాలయం అకడమిక్‌గా పరిపుష్టిని సాధించడంలో మీ పాత్ర కీలకమన్నారు. శ్రమకు ప్రత్యామ్నాయం లేదని మార్గనిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం వివిధ దశలో పనిచేసినవారు ఉన్నారని చెప్పారు. బోధన పరిశోధనలో నైతిక విలువలు పాటించాలన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అకడమిక్ కన్సల్టెంట్ల పాత్ర ప్రశంసనీయమని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వై.పి. వెంకటసుబ్బయ్య తెలిపారు.

22న యువ ఉత్సవ్

కడప అర్బన్ : యువత జిల్లా స్థాయి యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఈ నెల 22న చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (సిబిఐటి) ప్రొద్దుటూరు కళాశాలలో ఉంటుందన్నారు. ఉంటుందని పేర్కొన్నారు. యువ ఉత్సవ్ లో 'పంచ్ ప్రాణ్ అఫ్ అమ్రిత్ కాల్' అనే అంశం పై పెయింటింగ్, కవితవ్యం, మొబైల్ ఫొటోగ్రఫీ, డిక్లేమసిన్ విభాగాలలో వ్యక్తిగత, కల్చరల్ (గ్రూప్) పోటీలు ఉంటాయని తెలిపారు. జిల్లాలోని యువత పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని చెప్పారు.

బద్వేలులో అభివృద్ధి నిల్..భూకబ్జాలు ఫుల్

- బహిరంగ సభలో నారా లోకేష్

ప్రజాశక్తి -బద్వేల్/గోపవరం

బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

బద్వేల్‌ని బ్రహ్మాండంగా అభివద్ధి చేస్తారని వైసి పిని భారీ మెజారిటీతో గెలిపించారని, ఇక్కడ అభివృద్ధి నిల్ అని, భూకబ్జాలు ఫుల్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర 124 రోజుకు చేరుకుంది. సోమవారం బద్వేలు నియోజకవర్గం బద్వేలు మండలంలోని విద్యానగర్ విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభమై ఎన్‌జి.కాలనీ, సిఎస్ఐ చర్చి, ఆర్‌టిసి బస్టాండ్, నాలుగు రోడ్ల కూడలి, పోరు మామిళ్ల బైపాస్, గోపవరం మండలంలోకి ప్రవేశిస్తుంది. అక్కడి నుంచి శ్రీనివాసపురం, పిపి కుంట విడిది కేంద్రం వరకూ పాదయాత్ర సాగింది. ఆయా ప్రాంతాల్లో స్థానికులు, క్రిష్టియన్లు, ఎస్‌సి సామాజిక వర్గీయులు, స్థానికులతో ముఖా ముఖి, మాటామంతి, సమావేశాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా బద్వేలు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో లోకేష్ మాటా ్డుతూ బద్వేల్ ఎమ్మెల్యే స్థలాన్నే వైసిపి నాయకులు కబ్జా చేసారంటే ఉమ్మడి కడప జిల్లాలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. రూ.2 వేల కోట్ల విలువైన ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కబ్జా చేశారన్నారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి బద్వేల్‌ని మండలాల వారీగా కేకులా కోసి బంధువులకు పంచేశారన్నారు. గోవిందరెడ్డి, వైసిపి నేతలు రమణారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, గురు మోహన్, శ్రీరా ములు, పోల్‌రెడ్డి, ఎల్లారెడ్డి కలిసి రెండు వందల కోట్లు విలువైన ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కొట్టేశారని పేర్కొ న్నారు. ఆర్డీవో వెంకటరమణ 40 మంది వైసిపి నాయకుల లిస్ట్ బయటపెట్టారని తెలిపారు. వైసిపి నాయకుల్ని తప్పించి అనామకులపై కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారని చెప్పారు. వైసిపి నేతలు యోగానందరెడ్డి, వెంకటరెడ్డి, పిచ్చిరెడ్డి పోరుమామిళ్ల-బద్వేల్ రోడ్డు పక్కనే ఉన్న రూ.150 కోట్ల విలువైన 200 ఎకరాలు ఆక్రమించారని తెలిపారు. పోరుమామిళ్లలో ఫుడ్ కమిటీ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి రూ.300 కోట్ల విలువైన భూమిని కబ్జా చేసి అమ్మేశాడన్నారు. కలస పాడు వైసిపి నేత గురివిరెడ్డి ఆసుపత్రి భూమినే లేపేశా డన్నారు. బద్వేల్ మున్సిపాలిటీలో ఏ అభివద్ధి కార్యక్రమం జరగాలి అన్నా చైర్మన్ రాజగోపాల్‌రెడ్డికి కాంట్రాక్టర్లు 23 శాతం కప్పం కట్టాల్సిందేనని, అందుకే కాంట్రాక్టర్లు పనులు చేయాలంటే చేతులు ఎత్తేశారని పేర్కొన్నారు. జగన్ బద్వేల్, గోపవరం, అట్లూరు మండలాలకు సోమశిల బ్యాక్ వాటర్ వద్ద లిఫ్ట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తాం అని హామీ ఇచ్చాడన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి పోరుమామిళ్ల, కలసపాడు మండలాలకు రెండేళ్లలోనే సాగు, తాగునీరు అందిస్తాం అని చెప్పి మోసం చేసాడని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు, తాగు నీరు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజల్ని హింసిస్తే పులకేశి జగన్‌కి మజా వస్తుందన్నారు. సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తూ కరెంట్ బిల్లులు తగ్గించేస్తానని, వందల్లో బిల్లు వచ్చే వారికి వేలల్లో వస్తోందని పేర్కొన్నారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడన్నారు. ఇసుక వ్యాపారంలో జగన్ బంధువు వీరారెడ్డి మోసం చేసాడని పోరుమామిళ్లకు చెందిన నారాయణ రెడ్డి ఆత్మహత్యాయత్నం చేశాడని పేర్కొన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడని ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని తెలిపారు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు రూ.2500 కోట్లు కొట్టేశారని పేర్కొన్నారు. జిఒ 77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం రద్దు చేసాడన్నారు. అధికారంలోకి వస్తే ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తామన్నారు. ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తామని, అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులపై ఒత్తిడి తెస్తే సహించం : డివైఎఫ్ఐ

బద్వేలు : పట్టణంలోని ప్రయివేట్ జూనియర్ కళాశాలలకు అడ్మిషన్స్ చేయించాలని కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని అలాంటి వారి పైన జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే వారిని సహించేది లేదని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని హెచ్చ రించారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో డివై ఎఫ్ఐ పట్టణ నాయకులు జి.వి. రమణారెడ్డి, మల్లికార్జునలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రయివేట్ కళా శాలలకు అమ్ముడుపోయి వారిచ్చే ఆదాయానికి ఆశపడి పోటీల మీద ఇంటింటికి తిరుగుతూ ప్రయివేట్ కళాశాలలో పిల్లలను చేర్పించాలని, పిఆర్ఒలుగా అవతారం ఎత్తడం విచారకరమన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉంటూ ప్రయివేట్ జూనియర్ కళాశాలలో వారు ఇచ్చే కమీషన్లకు ఆశపడడం తగదన్నారు విద్యార్థులను మోసం చేస్తున్న ప్రయివేట్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారికి సహకరిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను విధుల నుండి తొలగించాలని లేనిపక్షంలో ఆధారాలతో జిల్లా కలెక్టర్ కలిసి పిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

పిల్లలందరూ బడిలో ఉండాలి

పోరుమామిళ్ల టౌన్ : బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలోనే ఉండాలని ఇన్‌ఛార్జి సిడిపిఒ ఎన్. లక్ష్మీదేవి అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవ సందర్భంగా పోరుమామిళ్లలోనే అంబేద్కర్ సర్కిల్ నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని, ఆపదలో ఉన్న బాలలను రక్షించాలని, బడి పిల్లలు ఎవరైనా ఉంటే మాయమాటలు చెప్పి ట్రేస్ ఔట్ చేస్తే ఎమ్మెస్కేలు, ఐసిడిఎస్ చర్యలు తీసుకుంటుందని, బడిలో చేర్పించి వాళ్లకు చేర్పించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల ఎఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండలాల సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

కడప : జిల్లాలో త్వరలో ప్రారంభం కానున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో కాంట్రాక్ట్ పద్ధతిన స్థిర గౌరవ వేతనం పై పనిచేసేందుకు ఉద్యోగాల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలు తెలుపుతూ 12 ఉద్యోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇందులో క్లినికల్ సైకా లజిస్ట్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, యాక్యుపేషనల్ థెరపిస్ట్, ఆర్థోపెడికల్ హ్యాండీక్యాప్డ్ సీనియర్ ప్రోస్తే టిస్ట్, ప్రోస్తే టిస్ట్ ఆర్థో టిస్ట్/ టెక్నీషియన్, సీనియర్ స్పీచ్ థెరపిస్ట్ ఆడియో లోజిస్ట్, హియరింగ్ అసిస్టెంట్ జూనియర్ స్పీచ్/ థెరపిస్ట్, మొబిలిటీ ఇన్స్ట్రక్టర్, మల్టీపర్పస్ రిహాబిలిటేషన్ వర్కర్, అకౌంటెంట్ కం క్లర్క్, కం స్టోర్ కీపర్, అటెండెన్స్, కం పియోన్ కం మెసెంజర్, ఫీల్డ్ అండ్ పబ్లిసి అసిస్టెంట్, ఒకేషనల్ కౌన్సిలర్ కం కంప్యూటర్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఉన్నట్లు తెలిపారు. పూర్తి చేసిన బయోడేటా ఫారాలను ఈనెల 19న సాయంత్రం ఐదు గంటల లోపు స్వయంగా లేదా పోస్ట్ ద్వారా కలెక్టరేట్‌లోని జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం కేర్ ఆఫ్ విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. పూర్తి వివరాలకు 08562-295480లో సంప్రదించాలన్నారు.

యునాని వైద్య కళాశాలలు స్థాపించాలి

కడప : రాష్ట్రంలో కోస్తాంధ్ర ప్రాంతానికి విజయవాడ నగరంలో, రాయలసీమ ప్రాంతానికి కడప నగరంలో యునాని వైద్య కళాశాలలు స్థాపించాలని మత గురువు డాక్టర్ హుసైని, డాక్టర్ ముఖ్తీయార్, రూట వ్యవస్థాక అధ్యక్షులు సయ్యద్ హిదాయతుల్లా ఉపముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషాను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత యునాని వైద్య ఆరోగ్యశాఖ ప్రాముఖ్యత తగ్గుముఖం పట్టిందని పేర్కొన్నారు. దీనికి కారణం రాష్ట్రంలో ఒక్కటి కూడా ప్రభుత్వ యునాని వైద్య కళాశాల లేక పోవడం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న యునాని వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం యునాని వైద్య ఆరోగ్యశాఖ కు అభివృద్ధి చేసి యునాని వైద్య కళాశాలలు, సెంట్రల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ యునాని మెడిసిన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.స్పందించిన ఉప ముఖ్యమంత్రి తాను ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి, వైద్య అరోగ్య శాఖ మంత్రి విడదల రజని దృష్టికి యునాని సమస్యలు తీసుకెళ్ళి వైద్య రంగానికి అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ నాయకులు ఇస్హాక్ అలి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హైదర్ అలీ, దబిస్తాన్ వ్యవస్థాపకులు ఇఫ్తీఖార్ జమాల్ పాల్గొన్నారు.

19న చలో కలెక్టరేట్

కడప అర్బన్ : చేనేత కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఈనెల 19న చలో కలె క్టరేట్ నిర్వహిస్తున్నట్లు ఎపి చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు అవ్వారు మల్లికార్జున, బందెల ఓబయ్య, వీరనాల శివ నారాయణ, కాటా రామదాసు, గంజికుంట గోవిందరాజులు, గుంటుపల్లి నర్సింహులు, చెన్నా రామయ్య, డక్క ఓబులేసు తెలిపారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో కరప త్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మి కులు ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యానికి గురైన కారణంగా అప్పులు, అర్ధా కలి, ఆకలి చావులు సంభవిస్తున్నాయని తెలిపారు. చేనేత కార్మికులకు రావా ల్సిన11 రకాల వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్‌టిలకు అవకాశం కల్పించాలి

కడప : యోగివేమన విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కమిటీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులలో ఎస్‌టి వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించాలని కోరుతూ సోమవారం అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం(ఏఐఎస్ టి ఈఏ) జాతీయ అధ్యక్షులు పి. వెంకటరమణ, జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పి. రామకృష్ణ యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ చింత సుధాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు యోగి వేమన విశ్వవిద్యాలయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఉద్యోగోన్నతలుపై వైస్ ఛాన్సలర్‌తో చర్చించారు. అనంతరం వైస్ ఛాన్సలర్‌ను అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రమణ, అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పి. చంద్రశేఖర్, కార్యదర్శి శ్రీనివాసులు, ఆంజనేయులు నాయక్, బాలాజీ నాయక్, హనుమంతు నాయక్, వెంకటేష్, గోవింద నాయక్, బాబా ఫక్రుద్దీన్, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

హద్దులు చూపించాలని వినతి

ఒంటిమిట్ట : 22,13 సర్వే నెంబర్లలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు వెంటనే హద్దులు చూపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నర సయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారులు సోమవారం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ 2007లో ఇదే సర్వే నంబర్లలో పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చారని, అధికారులు ఇంతవరకు వాటికి హద్దులు చూపించలేదని తెలిపారు. కేవలం పట్టాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని వాపోయారు. పలు మార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలాలకు హద్దులు చూపించిన ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాము, పుల్లయ్య, సాంబయ్య, మునయ్య, వ్యవసాయ కార్మికులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

పంచాయతీ సచివాలయంలో స్పందన

ఒంటిమిట్ట : స్పందన కార్యక్రమాన్ని ప్రతి పంచాయతీలో ఒక వారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు మేరకు గంగపేరూరు గ్రామపంచాయతీ సచివాలయంలో స్పందన కార్యక్రమం స్పెషల్ ఆపిసర్ సురేష్ కుమార్, తహశీల్దార్ మాదవీలత ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా కూండ్ల ఓబుల్‌రెడ్డి అనే వ్యక్తి డంపింగ్ యార్డు చుట్టూ పెన్సింగ్ వేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని అధికారులకు విన్నవించారు. స్పందిస్తూ దానిని పరిశీలించి సమస్య పరిష్కరి స్తామని తెలియజేశారు కార్యక్రమంలో గంగ పేరూ రు సర్పంచి కూండ్ల బుజ్జమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో అనుమతులివ్వాలి

కడప : ఇకనుంచి బిల్డింగ్ ప్లాన్ అనుమతులను ఆన్‌లైన్ విధానంలోనే ఇవ్వాలని కలెక్టర్ విజయ్ రామరాజు పంచాయతీ కార్యదర్శులకు, ఇఒపిఆర్ అండ్‌ఆర్‌డిలను ఆదేశించారు. అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ పరిధిలోని కడప జిల్లాకు సంబంధించిన డిఎల్‌పిఒలు, ఇఒపిఆర్అండ్‌డిలు, పంచాయతీ కార్యదర్శులతో పంచాయతీలలో ఆన్‌లైన్ బిల్డింగ్ ప్లాన్ అనుమతి ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలలో 300 చదరపు మీటర్ల కంటే తక్కువ వైశాల్యం ఉన్న బిల్డింగ్ ప్లాన్ అనుమతి ప్రక్రియకు సంబంధించి ఇంట్రో ల్యాబ్స్ వారిచే అభివృద్ధి చేసిన వెబ్ అప్లికేషన్‌పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించడంతో పాటు ఇప్పటివరకు పంచాయతీలలో ఇస్తున్న బిల్డింగ్ ప్లాన్ అనుమతుల ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు

విద్యాభివృద్ధికి సిఎం జగన్ ఎనలేని కృషి

ప్రజాశక్తి - దువ్వూరు

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారులు ఇరిగాంరెడ్డి తిరుపేలెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమాన్ని దువ్వూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపేలెడ్డి విద్యాకిట్లను విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో రాగిజావ కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఓబులేసు నరదన్, తహశీల్దార్ రమాకుమారి, ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి, దువ్వూరు సర్పంచ్ వెన్నపూసా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లె: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందివ్వాలని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఉపాధ్యాయులను కోరారు. స్థానిక ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జగనన్న విద్యా కానుక కిట్లను ఆయన విద్యార్థులకు అందజేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బాబా షరీఫ్, ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముద్దనూరు: ముఖ్యమంత్రి జగన్ విద్యారంగానికి ప్రాధాన్యతనిచ్చి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ విజయభాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాపాడు: విద్యకు వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని ఎంపిపి బి.లక్ష్మయ్య తెలిపారు. చాపాడు జెడ్పిహెచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి రాజీ, తహశీల్దార్ సుభానీ, ఎంఇఒ రవిశంకర్, సర్పంచు మహబూబ్ బీ, పాఠశాల కమిటీ చైర్మన్ జి.సుబ్బరాయుడు, ప్రధానోపాధ్యాయులు గౌస్ మొహిద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జగనన్న విద్యా కానుకను సోమవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పంపిణీ చేశారు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని ఎంపిపిఎస్ మెయిన్ స్కూల్లో ఎంఇఒ సుబ్బారావు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జగనన్న విద్యా కానుకను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ సువర్ణ పాల్గొన్నారు. అలాగే ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్: విద్యపై ఉన్నతమైన ఆలోచనలు చేస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. స్థానిక అహోబిలం మోడల్ స్కూల్లో జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పార్వతి కిషోర్, ప్రధానోపాధ్యాయులు బేబీ పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పలు పాఠశాలల్లో విద్యా కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో విద్యా కానుక కిట్లను వార్డ్ కౌన్సిలర్ మహేశ్వరరెడ్డి. పాఠశాల కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి అందజేశారు. రవణప్ప సత్రం మెయిన్ స్కూల్లో జగనన్న విద్యా కానుక పంపిణీ కిట్లను వైయస్ మధు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మున్సిపల్ కమిషనర్లు వివి నరసింహారెడ్డి విద్యార్థులకు అందించారు.

చెన్నూరు : సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న విద్య కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్ , మండల ప్రత్యేకాధికారి విద్యార్థులకు 10 వస్తువులతో కూడిన జగనన్న విద్యా కానుక కిట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ సరస్వతి, ఎంపిడిఒ సురేష్ బాబు, ఎపిఎం గంగాధర్, ఎఇ మురళీకృష్ణ, సర్వ శిక్ష అభియాన్ డిఇ సుధాకర్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్, తహశీల్దార్ మాధవిలత, ఎంపిడిఒ రెడ్డయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంఇఒ జి. వెంకటసుబ్బయ్య, ఎంపిపి గెడ్డం జనార్దన్ రెడ్డి, సర్పంచ్ సుజాత, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ అకేపాటి వేణుగోపాల్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ అజంతుల్లా, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు వెంకట లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు భూ నిర్వాసిత రైతుల గ్రామసభ

ప్రజాశక్తి - చాపాడు

మండలంలో బెంగళూరు-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు భూములు కోల్పోయిన రైతులకు సంబంధించి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సుభాని తెలిపారు. 14న పిచ్చపాడు, బద్రిపల్లె, అల్లాడుపల్లె గ్రామాల రైతులకు గ్రామ సచివాయలయంలో గ్రామసభ ఉంటుందన్నారు. రైతులు పొలం డాక్యుమెంట్ 1బి, అడంగల్ ఇసి, లింక్ డాక్యుమెంట్ తీసుకోని గ్రామసభకు హాజరుకావాలని సూచించారు.

విద్యార్థులకు చేయూతనిస్తున్న ఎస్ఎంఎస్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వేముల మండలం మబ్బుచింతలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులకు యురేనియం ప్రాజెక్టులోని ఎస్ఎంఎస్ కంపెనీ చేయూత నిస్తోంది. పులివెందుల పట్టణంలో ఉన్న వికాస్ పాఠశాలలో మబ్బు చింతల పల్లికి చెందిన పేద విద్యార్థులను కీర్తన, గోవర్ధన్, షేక్ ఆలీసన్‌లను, వికాస్ పాఠశాల ప్రిన్సిపల్‌తో మాట్లాడి ఎస్ఎంఎస్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఖలీల్ సౌదా గర్ విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రపల్లె ప్రభుత్వ పాఠశాల మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి వారిని ఉన్నతంగా చదివించేందుకు ఎస్ఎంఎస్ కంపెనీ ముందుకొచ్చిందన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు వారికి కావలసిన పుస్తకాలు విద్యా సామగ్రికి అన్ని విధాలా ఎస్ఎంఎస్ కంపెనీ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంఎస్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇంటి వద్దకే వైద్య సేవలు అందించేందుకు ఫ్యామిలీ ఫిజిషియన్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి శ్రీకాంత్ కోరారు. శెట్టివారిపల్లె గ్రామంలో సోమవారం శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు ఉచితంగా ఇంటి వద్దకే నాణ్యమైన వైద్య సేవలను అందిస్తుందన్నారు. పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం ఉప్పలూరు గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని.సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మున్సిపల్ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఎస్‌టిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు కోరారు. ఆ మేరకు సోమవారం ఎంఇఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు యాదవ్, పట్టణ అధ్యక్షులు వినోద్, నాయకులు రామ్మోహన్, నరేష్, జాకీర్, శివరామయ్య, మదుసూధన్‌రెడ్డి, నాగరాజుపాల్గొన్నారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - వల్లూరు

ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెంకటలక్ష్మి (35) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. కడప-తాడిపత్రి జాతీయ రహదారి తప్పెట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిపై కమలాపురం నుంచి ద్విచక్ర వాహనంపై తన ఇద్దరు పిల్లలతో స్కూటీలో వస్తున్న వెంకటలక్ష్మిని కడప నుంచి ఎర్రగుంట్ల వైపు వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్న విషయం తెలిసిందే. చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ వెంకటలక్ష్మి మృతి చెందింది. ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. వారు చికిత్స పొందుతున్నారన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేస్తామన్నారు.

మరో ఓబుళాపురం కానున్న పొట్టిపాడు

గడువు తీరినా ఆగని ఇసుక తవ్వకాలు - పట్టని అధికారులు

ప్రజాశక్తి - కొండాపురం

ప్రకృతి ప్రసాదించిన సహజ వనరులను కొందరు పెద్దలు దోచుకుంటుండడం వల్ల మండలంలోని పొట్టిపాడు గ్రామం మరో మైనింగ్ ఓబుళాపురం కానుంది. రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడటంతో ఖజానాను నింపుకునేందుకు నదుల నుంచి ఇసుక తీయడానికి రీచ్‌లు ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తేవడానికి ఇసుక పాలసీని తెచ్చారు. ఇందులో భాగంగా షరతులతో ఇసుక రీచ్‌ను కాంట్రాక్టు ఇచ్చారు. అయితే నిర్ణీత గడువు, లోతు, నియమిత పరిమాణం వరకు తీయాల్సి ఉంది. షరతులతో కూడిన 25/26 ఆఫ్ వాటర్ (ప్రీవెన్షన్ మరియు కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్)యాక్ట్ 1974, 21/22ఆఫ్ ఎయిర్ (ప్రీవెన్షన్ మరియు కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్) యాక్ట్ 1981 ప్రకారం ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కొండాపురం మండలంలోని పొట్టిపాడు గ్రామం వద్ద చిత్రావతి నదిలో ఇసుకను తీసుకోవడానికి మెసర్స్ జయప్రకాశ్ పవర్ వెంచర్ సంస్థ 45,000 మెట్రిక్ టన్నుల ఇసుకను తీయడానికి గతేడాది మే 13 నుంచి అనుమతులు పొందింది. ఆ ప్రకారం ఈ ఏడాది జూన్ 1వ తేదీనాటికి గడువు పూర్తయింది. ఆ గడువు ముగిసేటప్పటికి దాదాపు 6లక్షల టన్నుల ఇసుక తరలించడమే కాకుండా కాంట్రాక్టర్ ఇసుక వల్ల కోట్ల రూపాయలు అక్రమార్జన చేసి తమ బతుకులు నాశనం చేశారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టు గడువు ముగిసినప్పటికీ యథేచ్ఛగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. దీనిపై పోలీసులు, మైనింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో అందరికీ బహిరంగంగానే ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలున్నాయి. ప్రకృతి సంపదను దోపిడీదారులకు అప్పజెప్పడానికి అధికారులు చూపిస్తున్న చొరవ చట్టాల అమలుపై లేకపోవడంతో అక్రమాలకు హద్దులేకుండాపోతోందనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సహజ వనరులు కాపాడటానికి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకుంటే ఆందోళనలు చేసేందుకు ప్రజాసంఘాలు సిద్ధమవుతున్నాయని విశ్వసనీయ సమాచారం. ఇసుక అక్రమ తవ్వకాలతో పొట్టిపాడు మరో ఓబుళాపురం కానుందని, ఆప్రాంత గ్రామాలకు నీటి ఎద్దడి వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని, అలాంటి వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల ఆందోళనతో ఇసుక తవ్వకాలు నిలిపివేత

ఇసుక అక్రమ తవ్వకాలపై ఆయా గ్రామాల ప్రజలు రీచ్ వద్ద సోమవారం ఆందోళనకు దిగారు. అధికారుల ఆదేశాల మేరకు తవ్వకాలను నిలిపేశారు. దీంతో ఆందోళనను విరమించారు. సిఐలు సుదర్శన ప్రసాద్, చెన్నారెడ్డి సంఘటనాస్థలంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఏటూరు రీచ్‌లో తవ్వకాలు..

మండలంలోని చిత్రావతి నదిలో పొట్టిపాడు వద్ద గడువు ముగిసినా కాంట్రాక్ట్ సంస్థ ఏటూరు రీచ్‌లో ఇసుక అక్రమ తవ్వకాలు ప్రారంభించింది. ఆ సంస్థ ఎక్కడ పడితే అక్కడ ఇసుక తవ్వకాలు చేపట్టి అక్రమ సంపాదనకు తెరలేపింది. దీంతో తమకు నష్టం కలుగుతోందని నదిపారివాహక ప్రాంత రైతుల్లో ఆందోళన నెలకొంది. గతంలో అనుమంతులకు మించి నదిలో దాదాపు 20అడుగుల లోతు తవ్వకాలు చేపట్టడం వల్ల చిత్రావతి నదిలో నీరు అడుగంటి, వ్యవసాయ బోర్లలో నీరు రావడంలేదని, పంటలు ఎండిపోతున్నాయని వాపోతున్నారు. దీనిపై అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు

ప్రభుత్వం ఇచ్చిన జిఒలకు భిన్నంగా దాదాపుగా 40అడుగుల లోతు ఇసుక తవ్వకాలు చేశారు. దీనివల్ల పొట్టిపాడు, చిన్నపల్లె, తిమ్మాపురం, రామిరెడ్డిపల్లె, బూరుజుపల్లి, బెడుదూరు, యనమల చింతల గ్రామాలకు నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంది. దీన్నిదృష్టిలో పెట్టుకుని సోమవారం ఇసుకతవ్వకాలను అడ్డుకున్నాం.

- సి.శంకర్‌రెడ్డి, సర్పంచు, పొట్టిపాడు

అనుమతులకు మించి తవ్వకాలు

చిత్రావతి నది నుండి పలు గ్రామాలకు తాగునీరు, వ్యవసాయ పంటలకు బోర్లు ద్వారా నీరు అందుతోంది. తద్వారా ప్రజలకు ఆహార ధాన్యాలు, ఉద్యాన పంటలు ఉత్పత్తి చేస్తున్నాం. చిత్రావతి నదిలో అనుమతులకు మించి దాదాపు 45 అడుగుల లోతు వరకు ఇసుకను తవ్వుతున్నారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో నీటిఎద్దడి ఏర్పడక ముందే ఇసుక మాఫియాను అడ్డుకున్నాం.

- శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచు, బురుజుపల్లి

ఆరోపణలపై విచారిస్తాం

పొట్టిపాడు ఇసుక రీచ్‌లో తవ్వకాలు గతేడాది జూన్ 18నుంచి ఏడాది కాలంలో 45,000 టన్నులు మాత్రమే చేయాలి. అక్కడ ఎక్కువ ఇసుక తీశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాటిపై విచారిస్తాం.

- వెంకటేశ్వరరెడ్డి, డిడి మైనింగ్ శాఖ.

కార్పొరేట్‌కు ధీటుగా గౌతం స్కూల్

ఐఐటి ఫౌండేషన్, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ : కరస్పాండెంట్ అల్లంపాటి లక్ష్మిరెడ్డి

గౌతమ్ స్కూల్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఐఐటి ఫౌండేషన్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ పట్టణంలో ప్రసిద్ధి చెందిన ఏకైక విద్యాసంస్థ గౌతమ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్. ఆ మేరకు ఆ స్కూల్ కరస్పాండెంట్ అల్లంపాటి లక్ష్మిరెడ్డి 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ నాగులకట్ట వీధిలో 2014లో గౌతమ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌ను ప్రారంభించామన్నారు. నేటికి తొమ్మిదేళ్ల దిగ్విజయంగా పూర్తి చేసుకుని విజయపథంలో పయనిస్తోందన్నారు. 2022-23 విద్యా సంవత్సరం ఎస్ఎస్‌సి ఫలితాల్లో గౌతమ్ స్కూల్ ప్రభంజనం సృష్టించిందన్నారు. పరీక్ష రాసిన 32 మంది విద్యార్థులూ ఉత్తీర్ణత సాధించారన్నారు. 587 మార్కులతో బి.చార్మిలతో మా విజయ పరంపర ప్రారంభమై 550కిపైగా 15 మంది విద్యార్థులు, 500కు పైగా 24 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. మిగతా వారికి 439పైనే మార్కులు వచ్చాయన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, మానసిక ఒత్తిడికి విద్యార్థులు లోనుకాకుండా అధునాతన బోధనా పద్ధతులు అవలంభిస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించామన్నారు. వారిచే ఉత్తమ విద్యా బోధన చేయడం మా పాఠశాల ప్రత్యేకతగా ఆయన పేర్కొన్నారు. ప్రతి తరగతి గది డిజిటల్‌గా మార్పు చేసి విద్యాబోధన చేయిస్తున్నామన్నారు. ఇంటిని మరిపించేలా తరగతి గది, విద్యార్థి భవిష్యత్‌ను మార్చేలా బోధన ఉంటుందన్నారు. చిన్నారుల కోసం ప్రత్యేకంగా ప్రణాళికను రూపొందించామన్నారు. స్కూల్ స్థాయి నుంచి ఫౌండేషన్ శిక్షణనిస్తున్నామన్నారు. అధునాతన ప్లే ఎక్విప్‌మెంట్‌తోపాటు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా గౌతమ్ స్కూల్ నిర్వహిస్తున్నామన్నారు. ఐఐటి ఫౌండేషన్‌లో ప్రతి వారం పరీక్ష నిర్వహించి, ర్యాంకింగ్ సిస్టం ఏర్పాటు చేశామన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ పెడతామన్నారు. వారికి చదువుపై శ్రద్ధ కలిగేలా మోటి వేషన్ చేస్తామన్నారు. తల్లిదండ్రులకు భరోసా తమ పాఠశాల అన్నారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు గౌతమ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌ను తల్లిదండ్రులు ఎంపిక చేసుకుంటారని ఆశిస్తున్నామని లక్ష్మిరెడ్డి తెలిపారు.

కరస్పాండెంట్ ఎ.లక్ష్మిరెడ్డి

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎంపీ అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని సిఎం కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున వారి సమస్యలు వివరించేందుకు వచ్చారు. సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎంపీ కోరారు కార్యక్రమంలో పాడా ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని అడ్డుకోవాలి

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

జమ్మలమడుగు : జమ్మలమడుగు పరిసర ప్రాంతాల గ్రామాలు, పట్టణంలో కొంత మంది వ్యాపారస్తులు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని సిఐటియు మండల నాయకుడు దాసరి విజయ్ తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో, పట్టణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా దళారులు రూపంలో కొనుగోలు చేయడం దారుణమన్నారు. ఉన్నతాధికారులు తగు చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కిలో బియ్యం రూ.1 ప్రకారం తీసుకొన్న బియ్యాన్ని దళారులు రూ.8, రూ.12 ఇచ్చి కొను గోలు చేస్తు న్నారన్నారు. అలా కొన్న బియ్యం రైస్ మిల్లో 25 కిలోల ప్యాకెట్ అని చెప్పి అం దులో ఆ బియ్యం కలిపి 24 కిలోల ప్యాకెట్ల రూపంలో సీల్ చేస్తున్నారని తెలిపారు. వాటిని అధిక ధరలకు, వివిధ పేర్లతో అమ్ముతున్నారన్నారు. వీటిపె గ్రామాల్లోని ప్రజలకు ఉన్నతాధికారులు అవగాహన కల్పించాలన్నారు. నాణ్యమైన రేషన్ బియ్యాన్ని పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. నరేంద్ర, మున్నా, బాషా పాల్గొన్నారు.

2200 మెట్రిక్ టన్నుల పసుపు సేకరణకు చర్యలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గంలో పసుపు పంటను రైతుల నుంచి ఈ ఏడాది 2200 మెట్రిక్ టన్నులు సేకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు మార్కెట్ యార్డులో సోమవారం ఆయన పసుపు కొనుగోలును పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 1300 మంది రైతులు పసుపు పంటను సాగు చేశారన్నారు. వారి వద్ద నుండి 2200 మెట్రిక్ టన్నుల పసుపు సేకరణ చేపడుతున్నామన్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటా రూ.5వేలు మాత్రమే ధర పలుకుతుంటే ప్రభుత్వం అదనంగా రూ.1850 చెల్లిస్తూ రూ.6850తో కొనుగోలు చేస్తుందన్నారు. గత వారం రోజులుగా పసుపు సేకరణలో సమస్యలు తలెత్తయని ఉన్నతాధికారులతో మాట్లాడి పూర్తిగా సేకరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి ఒక్క రైతు నుండి పూర్తిస్థాయిలో పసుపు సేకరణ జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు తిరుపాల్‌రెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE, KADAPA.

H.M.O.P.No. 6/2023

Mopuru Yella Reddy, S/o M.Yella Reddy, age 31 years, Hindu, R/at D.No.10/30, Abbireddy gari street, Chennur (V)&(M), Kadapa Dist.

...Petitioner

Vs

Challa Anusha, W/o M.Yella Reddy, D/o C.Naga Subba Reddy, age 30 years, R/at D.No.1/1-A, Near Vikas School, Akkayapalli, Kadapa City.

...Respondent

పబ్లిక్ నోటీసు

పై నంబరు దావాను నీ భర్తయైన, మోపూరు యల్లారెడ్డి S/o ఎమ్.యల్లారెడ్డి అనునతను నీపై హిందు వివాహ చట్టం ప్రకారం నీపై విడాకులు కోరుచు దావా దాఖలు చేసి యున్నాడు. సదరు కేసు విచారణకొరకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను, నీకు చేరకయుంటున్నది. కావున రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు పేపరు ప్రకటన వేయడం జరిగినది. కావున మీరు తేది:4.7.2023 తేదీన పై కోర్టు నందు స్వయముగా గానీ, వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెయును. లేనంతట నీ పరోక్షముగా తీర్మానింపబడును.

కె.వెంకటేశ్వరరెడ్డి

వాది తరపు న్యాయవాది, కడప.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ప్రొద్దుటూరు.

O.S.No: 91/2022

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, రెప్పింజట్‌ంట్‌బై మేనేజరు, ఎన్జీఓ కాలని బ్రాంచి, ప్రొద్దుటూరు, కడప జిల్లా.

...వాది

వర్సెస్

జింకా వరలక్ష్మి, భర్త నరసింహులు, డోర్‌నెం.5/1544-7, శ్రీరామనగర్, ప్రొద్దుటూరు టవున్, కడప జిల్లా.

...ప్రతివాది

సమన్లు

పై రాజశ్రీ కోర్టు నందు పై వాది పై తెలిపిన ప్రతివాదిపై దావా మొత్తము రాబట్టుకొనుట గానూ దావా దాఖలు చేయగా ఇందు ప్రతివాది అయిన నీవు పై కోర్టు నందు 23.6.2023 తేది ఉదయం 10.30 నిమిషములకు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలసినది. లేని యెడల దావా పరోక్షముగా తీర్మాణించబడునని తెలియజేయడం అయినది.

వాయిదా : 23.6.2023.

//By Order of the Hon'ble Court//

పండిట్ విజయ్‌కుమార్

వాదిపరము అడ్వకేటు, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, ప్రొద్దుటూరు.

O.S.No: 92/2022

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, రెప్పింజట్‌ంట్ బై మేనేజరు, ఎన్జీఓ కాలని బ్రాంచి, ప్రొద్దుటూరు, కడప జిల్లా.

...వాది

వర్సెస్

కటారి ప్రసాదు, S/o నాగన్న,డోర్‌నెం.3/12, లింగాపురము, కొత్తపల్లె, ప్రొద్దుటూరు మండలము, కడప జిల్లా.

...ప్రతివాది

సమన్లు

పై రాజశ్రీ కోర్టు నందు పై వాది పై తెలిపిన ప్రతివాదిపై దావా మొత్తము రాబట్టుకొనుట గానూ దావా దాఖలు చేయగా ఇందు ప్రతివాది అయిన నీవు పై కోర్టు నందు 23.6.2023 తేదిన ఉదయం గం॥ 10.30 నిమిషములకు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలసినది. లేని యెడల దావా పరోక్షముగా తీర్మాణించబడునని తెలియజేయడం అయినది.

వాయిదా : 23.6.2023.

//By Order of the Hon'ble Court//

పండిట్ విజయ్‌కుమార్

వాదిపరము అడ్వకేటు, ప్రొద్దుటూరు.

బాల కార్మిక వ్యవస్థను పారదోలాలి

ప్రజాశక్తి - చాపాడు

బాల కార్మిక వ్యవస్థను కలిసికట్టుగా పారదోలాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బరత్నమ్మ, ఇందిరా క్రాంతి పథకం ఎపిఎం వెంకటరమణ సూచించారు. మండల పరి ధిలోని బద్రిపల్లెలో ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు అనాథ పిల్లలను మాదకద్రవ్యాల విక్రయానికి, కొనుగోలుకు, ఒక ప్రాంతం నుంచి మారో ప్రాం తానికి తరలించేందుకు వినియోగించు కుంటున్నారన్నారు. మరికొంత మంది బాలలను నిషేధిత కర్మాగారాల్లో పనిలో పెడుతున్నారన్నారు. ఈ వ్యవస్థ నిర్మూలన కోసం ముందు తల్లిదండ్రుల్లో మార్పు రావాలన్నారు. పసి పిల్లలను బడికి కాకుండా పనికి పంపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లి దండ్రులు పిల్లలపై తాత్కాలిక ఆర్థిక ప్రయోజనం ఆశించకూడదన్నారు. చదువుకోవాలని పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించిన నాడే బాలకార్మిక వ్యవ స్థను నిర్మూలించవచ్చన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. వెలుగు సిసిలు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ముద్దనూరు : బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సిడిపిఒ ముంతాజ్ బేగం తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్ నుండి పాత బస్టాండు కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు బాల గౌడ్, కిషోర్, సూపర్‌వైజర్లు ప్రవీణ, ఉమారాణి, మహిళా పోలీసులు ఆకాంక్ష, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పిద్దామని జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ కౌన్సిలర్ జి.మహేష్, న్యాయవాదులు ఓబులేసు, పవన్‌కళ్యాణ్ పిలుపునిచ్చారు. సోమవారం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి భార్గవి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రాంను ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల చేత పని చేయించడం, పనిలో పెట్టడం చట్టరీత్య నేరమన్నారు. కర్మాగారాలలో, గనుల్లో పనిలో ఉంచరాదన్నారు. పలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రపంచ బాల కార్మిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం రెండవ అదనపు జిల్లా జడ్జి రమేష్‌కుమార్ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మున్సిపల్ ఉర్దూ పాఠశాలలో సమావేశం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అక్కడి నుండి పుట్టపర్తి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ పావని మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులనే సూక్తితో పిల్లల ప్రయోజనార్థం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వారి భవిష్యత్ కోసం ఎన్నో చట్టాలను రూపొందించుకున్నామన్నారు. అడ్వకేట్ లక్ష్మిదేవి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్ కోసం ఫోక్సో చట్టాన్ని తెచ్చామన్నారు. చిన్నపిల్లల అక్రమ రవాణాను బాలికల అక్రమ రవాణాను అరికట్టేందుకు భారత శిక్షాస్మృతిలో చాలా చట్టాలున్నాయన్నారు. వాటి గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ కొండారెడ్డి, రమేష్‌కుమార్, సిడిపిఒ హైమావతి, డ్వాక్రా సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఉచిత దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత దంత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పిహెచ్‌సి వైద్యాధికారి కరిష్మా తెలిపారు. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి చెందిన ప్రత్యేక దంత వైద్య నిపుణులు డాక్టర్ సబిత పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. దంత సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఎంపిడిఒగా సూర్యనారాయణరెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా ముద్దనూరు ఎంపిడిఒగా సూర్యనారాయణరెడ్డి కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎర్రగుంట్ల మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపిడిఒ రమణారెడ్డి మైదుకూరు వెళ్లారు. **సిహెచ్‌ఒగా రాముడు :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరుగా రాముడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన చాపాడు మం డలం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న మహదేవ యాదవ్ చాపాడు వెళ్లారు. **ట్రాన్స్‌కో ఎఇగా కిరణ్మయి :** మండల విద్యుత్ ఎఇగా కిరణ్మయి సోమవారం స్థానిక ఉప విద్యుత్ కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఆమె ప్రొద్దుటూరు నార్త్ సెక్షన్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధు లు నిర్వహిస్తున్న ఇన్‌ఛార్జి ఎఇ శ్రీనివాసరాజ వర్మ ప్రొద్దుటూరు నార్త్ సెక్షన్‌కు బదిలీపై వెళ్లారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యా రంగ అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, ఎంపిపి అబూబకర్ సిద్ధిక్ తెలిపారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం జగనన్న విద్యా కానుక కిట్లను అందజేశారు. తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠ శాలల్లో చేర్పించాల న్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. జగనన్న గోరుముద్ద పథకం నాణ్యతగా అందించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగస్వర్ణ లత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలు అర్థరహితం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

బిజెపికి ఆంధ్రప్రదేశ్‌లో 20 ఎంపి సీట్లు ఇస్తే ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన ద్రోహానికి 20 ఓట్లు కూడా వేయకూడదన్నారు. బిజెపిని రాష్ట్ర పొలిమేర వరకు తరిమి కొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని ఆయన పేర్కొన్నారు.

చక్రాయపేట : మండలంలోని సురభి గ్రామ సమీపంలో వెలిసిన దశరథ మహారాజు స్వామి ఉత్సవాలకు విచ్చేసిన పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులకు ఆలయ కమిటీ సభ్యులు సుబ్బరామయ్య, దశరథ, రామసుబ్బయ్య స్వాగతం పలికారు. పలుకార్యక్రమాల అనంతరం తులసిరెడ్డిని దేవస్థాన. కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో అమర్నాథ్‌రెడ్డి. ఉత్తన్న, శివ పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA

I.A.No. 100 of 2021

Insolvency Petition No. 34 of 2020.

Between:

Maram Venkata Reddy Son of late Gangi Reddy, aged about 64 . years, Hindu, Business, residing in D.No.45/179, Balaji Nagar, Kadapa City.

...Petitioner/Debtor

And

53. G. Ramanamma Daughter of G. Papulamma, aged about 38 years, Hindu, Employee, C/o Bandi Subba Reddy's house, Near Groundnut Factory, Chemmumiyapet, Kadapa City.

54.G. Nagaraju Son of G. Papulamma, aged about 36 years, Hindu, Employee, resident of D.No. 45/172 , Balaji Nagar, Kadapa City.

55. G. Padmavathamma Daughter of G. Papulamma, aged about 33 years, Hindu, Employee, C/o Bandi Subba Reddy's house, Near Groundnut Factory, Chemmumiyapet, Kadapa City.

...Respondents No. 53,54,55

NOTICE TO RESPONDENTS Nos. 53,54,55

Please take notice that the petitioner has filed the above I.P. is filed against your losses in the businesses, the respondents are trying to detain the petitioner, for repayment of the amounts borroewed from them and the case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M. on 30.06.2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

//By Order of the Court//

M.SURESH KUMAR, M.A.B.L., Advocate, Kadapa. Cell: 9440673990.